www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 25 ఫిబ్రవరి 2023

డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు శిక్షణ

ప్రజాశక్తి-ధవళేశ్వరం

ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌లోని స్కిల్ హబ్ వద్ద డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో రెండు నెలలు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ అనంతరం ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు చూపిస్తారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులో చేరదలిచే కనీస విద్యార్హతలు ఇంటర్ ఉత్తీర్ణులై లేదా ఆపై చదువులు చదివి 19 ఏళ్ల నుంచి 30 ఏళ్ల మధ్య వయసుగలవారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు 27న మార్కులిస్ట్, ఆధార్ కాపీలతో నేరుగా వేదిక వద్దకు రావాలని, ఈ ప్రకటన వెలువడిన వెంటనే వివరాలను https://tinyurl.com/skillhubsphaseII లింకు ద్వారా నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9133912947లో సంప్రదించాలని సూచించారు.

గోదావరి బాలోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

చారిత్రక, సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో గోదావరి బాలోత్సవం నిర్వాహణకు అంతా సిద్ధమయ్యింది. రెండు నెలలుగా గోదావరి బాలోత్సవాన్ని జయప్రదం చేసేందుకు ఆహ్వాన సంఘం కృషి చేసింది. ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించే మొదటి పిల్లల పండుగకు నగరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ముస్తాబయ్యిందని ఆహ్వాన కమిటీ ప్రధాన కార్యదర్శి పి.వి.ఎస్.ఎన్.రాజు, ఆహ్వాన కమిటీ ప్రతినిధులు వివిఎస్.కష్ణకుమార్, పి.తులసి వెల్లడించారు. ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలోని సెమినార్ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బాలోత్సవం వివరాలను వారు వెల్లడించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అనుబంధాలను చిక్కదనం చేసేందుకు గోదావరి బాలోత్సవం పేరుతో చక్కటి ఒరవడికి రాజమహేంద్రవరం కేంద్రం శ్రీకారం చుట్టనుందని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే మొదటి పిల్లల పండుగకు 420 పాఠశాలలకు ఆహ్వానం పంపగా 200కుపైగా పాఠశాలల నుంచి 4 వేల మంది విద్యార్థులు ఈ పండుగలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. అకడమిక్, కల్చరల్ విభాగాలుగా విభజించి 60 పోటీలను నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. శనివారం ఉదయం ఎనిమిది గంటల నుంచే రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుందని, పది గంటలకు ప్రారంభ సభతో పిల్లల పండుగకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. రెండు విభాగాల్లో జరిగే ఈ పోటీల నిర్వాహణకు వివిధ వేదికలను సిద్ధం చేసినట్లు వివరించారు. మొదటి రోజు సాయంత్రం ఐదు గంటల వరకు ఈ పోటీలు నిర్వాహణ ఉంటుందని, రెండో రోజు ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. అనంతరం ముగింపు సభ ఉంటుందని, ఈ సభలో విజేతలకు బహుమతుల ప్రధానం కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. మొదటి రోజు బాలోత్సవం వేడుకలను నగర కమిషనర్ కె.దినేష్‌కుమార్ ప్రారంభిస్తారని, ఈ సభలో ముఖ్య అతిథులుగా ఎంఎల్‌సి సాబ్జీ, నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాద్ రాజు ఇతర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ముగింపు వేడుకల్లో ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి), ఆహ్వాన సంఘం అధ్యక్షులు నున్న తిరుమలరావు, నన్నయ్య రిజిస్ట్రార్ ఆచార్య అశోక్ ప్రముఖ వైద్యులు గన్ని భాస్కరరావు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే గోదావరి బాలోత్సవానికి నగరంలోని అనేక మంది ప్రముఖులు అర్థికంగా సహకరించారని, వారిందరికీ ఆహ్వాన కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి బాలోత్సవం అనేది ఈ ఏడాదితో ముగిసిపోయేది కాదని, ప్రతి ఏడాది నిర్వహించడం కాకుండా, మరింతగా విస్తరించేలా ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం ప్రతినిధులు ఆనంద్, బిఎస్ఎన్.మూర్తి, జివి అప్పారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

వైసిపి అభ్యర్థి నామినేషన్ ఒకటే ఆమోదం

ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థానిక సంస్థ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగియడంతో శుక్రవారం నామినేషన్ల స్క్రూట్నీ చేపట్టారు. మొత్తంగా నాలుగు నామినేషన్లు దాఖలు కాగా అందులో ఒకటి వైసిపి నుండి, మరొకటి టిడిపి పార్టీ నుండి మరో ఇద్దరు ఇండిపెండెంట్‌గా నామినేషన్లను దాఖలు చేశారు. నాలుగు నామినేషన్లలో వైసిపికి చెందిన కుడుపూడి సూర్య నారాయణరావు నామినేషన్ నిబంధనలకు అనుగుణంగా ఉండడంతో ఆమోదించినట్లు స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జెసి ఎస్.ఇలక్కియా ఒక ప్రకటనలో తెలిపారు. టిడిపి నుండి నామినేషన్ దాఖలు చేసిన కడలి శ్రీదుర్గా నామినేషన్‌కి సంబంధించిన డాక్యుమెంట్ ఆధారాలు సమర్పించకపోవడంతో తిరస్కరించినట్లు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు అంబటి కోటేశ్వరరావు, ఇంత సంతోషం దాఖలు చేసిన నామినేషన్లు కూడా పత్రాలు సరిగాలేక తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. దీంతో స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల బరిలో వైసిపి అభ్యర్థి కుడుపూడి సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

నేడు ఎంఆర్‌పిఎస్ శ్రేణుల పాదయాత్ర

ప్రజాశక్తి-నిడదవోలు

ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎంఎస్ శ్రేణుల పాదయాత్రను శుక్రవారం మందకష్ణ మాదిగ ప్రారంభిస్తారని పలు సంఘాల నాయకులు తెలిపారు. స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంఎస్‌పి జిల్లా కో కన్వీనర్ చెట్టే రామకృష్ణ, నిడదవోలు నియోజకవర్గ కన్వీనర్ భీమడోలు కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముమ్మడివరపు చినసుబ్బారావు మాట్లాడారు. జగ్జీవన్‌రామ్ సెంటర్, గాంధీనగర్, సుబ్బరాజుపేట, శింగవరం, తాళ్లపాలెం, నందమూరు వరకు మున్నంగి నాగరాజు మాదిగ పాదయాత్ర చేపడతారన్నారు. ఈ యాత్ర తూర్పుగోదావరి జిల్లా నుండి అమరావతి రాజధాని అసెంబ్లీ వరకూ సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు గెడ్డం వినోద్ బాబు, పల్లి సిద్ధుమహజన్, కనపాల పెద్దిరాజు మహాజన్, తానేటి శ్రీను, ఉండ్రాజవరం శేఖర్ బాబు, కొత్తపల్లి మురళీకష్ణ, బొబ్బరాడ శివప్రసాద్, నూతంగి మురళి పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-కడియం, గోకవరం

గ్రామ పంచాయతీలలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి జె.సత్యనారాయణ సూచించారు. కడియం మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం పంచాయతీ, సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా సమీక్షించారు. కడియం మండలం పన్నుల వసూళ్ళలో వెనకబడి ఉందన్నారు. వీరవరం, కడియపుసావరం, దామిరెడ్డిపల్లి, పొట్టిలంక వంటి గ్రామాలు వసూళ్లలో ముందున్నప్పటికీ వేమగిరి, కడియం, కడియపులంక వంటి పెద్ద గ్రామాల్లో ఎక్కువగా బకాయులు ఉన్నాయన్నారు. అందువల్ల వసూళ్లపై దృష్టి పెట్టాలన్నారు. మార్చి 15 నాటికి నూరు శాతం పన్నులు వసూలయ్యేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ కుళాయి కలెక్షన్లు తొలగించాలన్నారు. గ్రామాల వారీగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వసూళ్లు చేపట్టాలని ఇఒపిఆర్‌డి వైవిఎస్ఎస్.లక్ష్మికి సూచించారు. ఈ సమావేశంలో ఎఒ కె.చంద్రరావు, గ్రేడ్-1 గ్రామ కార్యదర్శులు బి.శిరీష, శ్రీనివాస్‌రెడ్డి, విజయరాజు, వెంకటలక్ష్మి, సరోజరాణి, తాతారావు, విజయరాజు పలువురు కార్యదర్శిలు, పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు. పన్నులను నూటికి నూరు శాతం వసూలు చేయాలని గోకవరం మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎం.రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇంటి పన్నుల వసూళ్ల డ్రైవ్‌లో భాగంగా మండలంలో ఇంటి పన్నులు తక్కువ శాతం వసూలు ఉన్న పంచాయతీలు వెదురుపాక గోకవరం పంచాయతీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ శాతం ఉన్న గ్రామాలు, మిగిలిన గ్రామపంచాయతీల్లోనూ ఈ నెలాఖరుకు నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాస్ ఫణీంద్రకుమార్, అబ్రహాం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ

ఒత్తిడిని జయించేందుకు క్రీడలు దోహదం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

క్రీడలు శారీరక ఆరోగ్యానికి మానసిక వికాసానికి, విధుల్లో ఒత్తిడిని అధిగమించేందుకు ఎంతో దోహదపడతాయని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో 'ఆర్ఎంసికప్-2023' క్రీడలను కలెక్టర్ మాధవీలత, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అభివద్ధిలో శానిటేషన్ వాటర్ సప్లయ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, హెల్త్, పరిపాలన వంటి వివిధ విభాగాలకు సంబంధించి సుమారు 6 వేల మంది ఉద్యోగులు నిత్యం ఎంతో ఒత్తిడి మధ్య విధులను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఒత్తిడి మధ్య పనిచేసే వారికి ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా మరింత నిబద్ధతతో, చురుగ్గా పని చేయగలరని కలెక్టర్ పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఉదయం శానిటేషన్ మొదలు రాత్రి శానిటేషన్ వరకు నగరంలో పారిశుధ్య పనులు ఎంతో చక్కగా చేపట్టి, వారు సుందరంగా నగరాన్ని తీర్చిదిద్దు తున్నారన్నారు. జిల్లాలో 50 శాతం మున్సిపల్ కార్పొరేషన్ మంచి రిజల్ట్ తీసుకొస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ ఉద్యోగుల్లో తమ విధుల పట్ల మంచి ఉత్సాహాన్ని నింపేందుకు మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కమిషనర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులందరూ 24 గంటలూ తమ విధుల్లో పని చేస్తుంటారన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ క్రీడా పోటీలు వారిలో ఉన్న స్ట్రెస్‌ను తగ్గించి ఉద్యోగులు సమన్వయంతో మరింత సమర్థవంతంగా పనిచేస్తారని పేర్కొన్నారు.

క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్

పాఠశాలల్లో డిఇఒ అబ్రహాం తనిఖీ

ప్రజాశక్తి- గోకవరం

మండలంలో రెండు రోజులుగా పలు పాఠశాలలను డిఇఒ ఎస్.అబ్రహాం శుక్రవారం తనిఖీ చేశారు. గుమ్మళ్లదొడ్డి మెయిన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. నాలుగో తరగతి విద్యార్థి వర్క్‌బుక్స్‌ను పరిశీలించారు. పేజీలు ఖాళీగా ఉండడాన్ని డిఇఒ గమనించి సంబంధిత ఉపాధ్యాయులు, హెచ్ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మల్లవరం ఎంపిపి పాఠశాలను సందర్శించారు. అక్కడ కూడా నాలుగో తరగతి విద్యార్థులు ఇంగ్లీష్ వర్క్ బుక్‌లో కరప్షన్ చేయకపోవడాన్ని గమనించారు. సంబంధిత ఉపాధ్యాయులు సరియైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల హెచ్ఎంకు షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు. అనంతరం జగన్నాథపురం ప్రాథమిక పాఠశాల, భూపతిపాలెం గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా విద్యార్థులు విద్యాభివద్ధికి సమిష్టి కృషి చేసి అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి విద్యార్థికీ అందేలా శ్రద్ధ తీసుకోవలన్నారు. ఈ విషయంలో ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంఇఒ బి.గౌరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న డిఇఒ

గోరుముద్దతో నాణ్యమైన భోజనం

ప్రజాశక్తి-గోపాలపురం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యత కలిగిన రుచికరమైన భోజనం అందించాలని అడల్ట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఎపిఒ కెవివి.సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం ఆయన వెంకటాయపాలెం, చెరుకుమిల్లి, చిట్యాలలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. గోరుముద్ద పంపిణీ, పారిశుధ్యం, నిర్వహణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 శాతం భోజనం పంపిణీ పాఠశాలలోనే జరగాని సూచించారు. ఇంటి దగ్గర మరుగుదొడ్లను తలపించేలా శానిటరీ వర్కర్లు టాయిలెట్లను సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం ప్రతిరోజూ టాయిలెట్ క్లీనర్ల సాయంతో శుభ్రం చేయాలన్నారు. హెచ్ఎంల నిత్య పర్యవేక్షణలో గోరుముద్ద, పాఠశాల పరిసరాలు ఉండాలని పాఠశాలలకు సూచించారు. తనిఖీలో పర్యవేక్షించిన, సేకరించిన వివరాలను సేకరించి ప్రిన్సిపాల్ సెక్రెటరీకి పంపిస్తామని తెలిపారు. తనిఖీ చేసిన పాఠశాలల నిర్వహణ సక్రమంగానే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ రామారావు, ఉపాధ్యాయులు సనపల రాజశేఖర్, సిఆర్‌పి నాగరాజు ఉన్నారు.

సిసి టివి, కెమేరా ఇన్‌స్టలేషన్ శిక్షణ

ప్రజాశక్తి-ధవళేశ్వరం

ధవళేశ్వరంలోని స్థానిక ఆల్కట్ గార్డెన్స్‌లో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సిసిటివి కెమేరా ఇన్‌స్టలేషన్, సర్వీసింగ్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్టు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సంస్థ డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు తెలిపారు. 19 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులై ఉండాలని, పదవ తరగతి చదివి ఉండాలని తెలిపారు. శిక్షణా కాలంలో అభ్యర్థులకు వసతి, భోజనం ఉచితంగా కల్పిస్తున్నామని వివరాలకు 7780599939, 9014328803 నెంబర్లలో సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

డ్రోన్ సర్వే పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

కొవ్వూరు మండలంలో డ్రోన్ సర్వే పనులను గురువారం నుంచి ప్రారంభించినట్లు తహశీల్దారు బి.నాగరాజు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు వందేళ్ల అనంతరం ఇటువంటి భూముల సమగ్ర సర్వే చేపట్టారని చెప్పారు. తద్వారా ప్రజలకు శాశ్వత భూ హక్కు పత్రాలు అందజేస్తారని చెప్పారు. ఇప్పటికే నందమూరు, ధర్మవరంలో డ్రోన్ సర్వే పూర్తయిందని ఆయన చెప్పారు. శుక్రవారం పెనకనమెట్ట, దొమ్మేరు గ్రామాల్లో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కొవ్వూరు మండల పరిధిలోని భూములు మొత్తం షెడ్యూల్ ప్రకారం వ్యవసాయ భూములు మరియు హాబిటేషన్ (ఇళ్ళు) సర్వే చేస్తారని చెప్పారు.

టిడిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తాళ్లపూడి

ప్రజలకి అందుబాటులో ఉంటే ప్రతి కార్యకర్తకూ నాయకత్వం యువసేన అందుబాటులో ఉంటాయని అన్నదేవరపేటకు చెందిన టిడిపి యువసేన నాయకులు అన్నారు. పార్టీ కోసం కృషి చేస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పసివేదల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కె.శ్రీనివాస్‌కు రూ. 30 వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. పసివేదల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బేతన నారాయణ తదితర నాయకుల ద్వారా విషయం తెలుసుకుని ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్టు కాకర్ల సత్యేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి గణేష్, తొండపు భరత్, నరేంద్ర, పండు, రమణ పరిమి, మురళి యలమాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని క్రషర్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-గోపాలపురం

గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి బెక్కం కంపెనీ చేపట్టిన పనుల ద్వారా చిత్రమైన రోడ్డుని తక్షణమే పునర్నిర్మించాలని రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని జగన్నాథపురం గ్రామం నుండి సంజీవపురం రోడ్డులో గల బెక్కం కంపెనీ నిర్వహించే క్రషర్ వద్ద ప్రజలు, రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇళ్ల భాస్కరరావు, పసుమర్తి గోపాలకష్ణ మాట్లాడుతూ ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం పరింపూడి గ్రామ రెవెన్యూ పరిధి, అచ్యుతాపురం రెవిన్యూ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం కోసం క్రషర్ బ్లాస్టింగ్ పనులు నిర్వహిస్తున్నారని చెప్పారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించిన పనుల్లో భాగంగా కెవి వెహికల్స్ సుమారు 50 టన్నుల బరువు గల మెటల్ రవాణా చేయడం వల్ల సంజీవపురం జగన్నాథపురం మధ్య సుమారు మూడు కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి 10 టన్నుల కెపాసిటీ గల రోడ్డుపై భారీ వెహికల్స్ వెళ్లడం వల్ల రోడ్డు పూర్తిగా గోతులమయం అయ్యిందన్నారు. ఈ కారణంగా వాహన దారులు పలు ప్రమాదాలకు గురవుతున్నామని గగ్గోలు పెడుతున్నారు. ఈ సంస్థ చేపట్టే బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు బీటలు వారి కూలిపోయే పరిస్థితులు నెలకొన్నాయని, భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బెక్కం కంపెనీ యాజమాన్యం తక్షణమే స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి, బ్లాస్టింగ్ తీవ్రతను తగ్గించాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్లాంట్ మేనేజర్ రమేష్ స్పందిస్తూ రోడ్డు మరమ్మతులు చేపడతామని, బీటలు వారిన ఇళ్ల విషయంలో యాజమాన్యంతో చర్చించి న్యాయం చేకూర్చుతామని హామీ ఇచ్చారు.

ధర్నా చేస్తున్న గ్రామస్తులు

క్యాన్సర్ వ్యాధి నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని కొత్తపల్లి పిహెచ్‌సిలో క్యాన్సర్ వ్యాధి నిర్మూలనపై ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి డాక్టర్ సూర్యప్రభ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నుండి డాక్టర్ వి.సూర్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది అందరికీ అవగాహన కల్పించారు. 30 ఏళ్లు దాటిన స్త్రీలలోని గైనిక్ రీప్రొడక్టివ్ ట్రాక్ ఇన్ఫెక్షన్స్, మగవారు ఆడవారిలో సిగరెట్ తాగడం, మందు తాగడం, పొగాకు నమలడం వంటి అలవాట్లు ఉన్నవారిలో క్యాన్సర్ గుర్తించేందుకు అవగాహన కల్పిస్తున్నట్టు చెపా పరు. మార్చి 2న గోకవరం ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్‌కు సంబంధించి కేసులను స్క్రీనింగ్ చేస్తామని చెప్పారు. అందరూ అనుమానిత లక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపులకు హాజరై నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

అంబేద్కర్ మెమోరియల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-నిడదవోలు

చర్చ్ పేట యూత్ ఆధ్వర్యంలో 15 రోజుల పాటు జరిగే 'డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్'ను కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చగలిగే ఏకైక ఆయుధం చదువు అన్నారు. ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చదివిన చదువే ఆయన్ని శిఖరాన్ని నిలబెట్టిందన్నారు. ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు వెళ్లాలని ఉద్బోధించారు. కులజాడ్యమ్ అసమానతలరను సష్టించిందని, కుల వివక్ష, కుల నిర్మూలనకు యువత ముందుండి అంబేద్కర్ ఆశయాలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. క్రీడలు సమైక్యతను చాటుతాయని, బెట్టింగ్ సంస్కతిని యువత వ్యతిరేకించాలని కోరారు. సీనియర్ న్యాయవాది డాక్టర్ నక్కా వెంకటేశ్వర రావు, శ్రీనివాసరావు, ఉసురుమర్తి సూర్యచంద్ర రావు, సత్యనారాయణ, జీనపాటి శ్రీను, టి.రవి, సూరిబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జువ్వల రాంబాబు

నవధాన్యాల సాగుపై అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలో సర్పంచ్ బొంత భరత్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం నవధాన్యాల సాగుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సంవత్సరం 2023 ఖరీఫ్ సీజన్‌లో ముందుగా 30 రకాల నవధాన్యాలు 13 కేజీలు చొప్పున ఒక ఎకరానికి వెయ్యాలని రైతులకు ఈ నెల అంతా అవగాహన కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

పోసి కుమార్ నియామకంపై హర్షం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

వైసిపి వికలాంగుల విభాగం జిల్లా అనుబంధ అధ్యక్షునిగా ముత్యాల పోసి కుమార్ నియామకంపై అఖిలభారత వికాలంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు పలివెల రాజు, కెవిఆర్.సాగర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ధవళేశ్వరంలోని పోసికుమార్‌ను వారు కలిసి అభినందనలు తెలిపారు.

ఆర్‌టిసి డిపో అభివృద్ధికి వినతి

ప్రజాశక్తి-నిడదవోలు

స్థానిక ఆర్‌టిసి డిపోను అభివద్ధి చెయ్యాలని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు సిపిఎం నాయకులు జువ్వల రాంబాబు వినతి పత్రాన్ని అందజేశారు. డిపోను పరిశీలించేందుకు వచ్చిన తిరుమలరావును వారు కలిశారు. ఈ కార్యక్రమంలో గారపాటి ప్రసన్న కృష్ణ, డొంకా రమేష్ తదితరులు పాల్గొన్నారు. ద్వారకా తిరుమలరావును మున్సిపల్ కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీను, దాకే అనిల్, వైసిపి నాయకులు మొదలవలస నాని, తీట్ల సతీష్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మరి ప్రపంచ కుబేరుడు ఎలా అయ్యాడు..
ప్రపంచవ్యాప్తంగా మోసాలు చేయబట్టే..!!

రక్తహీనత నిర్ధారణ పరీక్షల పరిశీలన

ప్రజాశక్తి-నల్లజర్ల

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక బందం ప్రోగ్రాం ఆఫీసర్ జి.రవీంద్ర కుమార్ శుక్రవారం నల్లజర్ల ప్రభుత్వాసుపత్రిలో రక్తహీనత నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. మండలంలో ఎంపిక చేసిన గర్భిణులకు ఎఎన్ఎంలతో హెచ్‌బి టెస్టులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తహీనతతో ఏ ఒక్కరూ బాధ పడకూడదని, బలి కాకూడదనే ప్రభుత్వం రక్తహీనతపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రక్తహీనత ఉన్న వారిని గుర్తించే విషయంలో కూడా కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయని, హెచ్‌బి టెస్టింగ్ కిట్లు సైతం సరిగా పని చేయడం లేదన్నారు. ఈ రక్త హీనత నిర్ధారణ పరీక్షల విషయంలో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న లోపాలను గుర్తించి వాటిని సరి చేసేందుకు తాము పర్యటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ సిరాజుద్దీన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కలిదిండి వెంకట చంద్రశేఖరరాజు, ఎంపిహెచ్ఇఒ పలివెల సత్యం, పిహెచ్ఎన్‌లు రాధా కుమారి, ఇందిర, సూపర్‌వైజర్లు అన్నమ్మ, విజయ కుమారి, జమీల పాల్గొన్నారు.



పరీక్షలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

వాణిజ్యవేత్తలుగా తయారు కావాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎస్‌సి, ఎస్‌టి ప్రజల నుంచి పారిశ్రామికవేత్తలు, వాణిజ్యవేత్తలు తయారవ్వాలనేది ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని రాజానగరం ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా పేర్కొన్నారు. వైయస్సార్ జగనన్న బడుగు వికాసం పథకంతో ఎస్‌సి, ఎస్‌టి వర్గాల ప్రజలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నారన్నారు. రాజమహేంద్రవరం ప్రకాశం నగర్‌లోని ఎంఎల్‌ఎ కార్యాలయంలో కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామానికి చెందిన వేమగిరి శివకు మంజూరైన టిప్పర్ లారీని శుక్రవారం ఎంఎల్ఎ రాజా అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ కాళ్ళపై తాము నిలబడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జీవితాలు మార్చేందుకు నవరత్నాల పథకాలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. వైయస్సార్ జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా లబ్ధిదారునికి యూనిట్ వ్యయంలో 45 శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల గంగా సురేష్, అడపా అనిల్, మాసా రామజోగ్, అంగర సాయి, మంద సుభాష్ పాల్గొన్నారు.

మే నెలాఖరుకు స్థలం అందిస్తాం..

- వరల్డ్ ప్రింటర్స్‌డే వేడుకల్లో ఎంఎల్ఎ ద్వారంపూడి

ప్రింటర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మాస్టర్స్ ప్రింటర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మే నెలాఖరునాటికి అందించేందుకు కషి చేస్తున్నట్లు కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. కాకినాడ ఎస్.ఎం.ఎస్. రోటరీ హాల్లో మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ప్రింటర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షులు కోరుమిల్లి బాలాప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రింటర్ సృష్టికర్త జోహాన్స్ గుటెన్‌బర్గ్ చిత్రపటానికి ముఖ్య అతిథులు ఎంఎల్ఎ చంద్రశేఖరెడ్డి, కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైసిపి నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్నసాగర్, మాజీ కార్పొరేటర్లు పుష్పాంజలిని ఘటించారు. అనంతరం సంఘ అధ్యక్షులు కోరుమిల్లి బాలాప్రసాద్ మాట్లాడుతూ మాస్టర్ ప్రింటర్స్ భవన నిర్మాణానికి ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి సహాయసహకారాలు అందించాలని కోరారు. చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ రూ.15 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ప్రింటింగ్ క్లస్టర్ను సి.ఎం.జగన్మోహన్ రెడ్డితో ప్రారంభించుకునేందుకు ఏర్పాటు చేస్తు న్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అతిధులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, సుంకర శివప్రసన్న, నల్లబిల్లి సుజాత, కర్రి శైలజ, రోకళ్ల సత్యనారాయణ, అజ్జు కృష్ణ ఎంపోరియం అధినేత నాని కుమారులు నానాజీ, రాజశేఖర్లను అసోసియేషన్ తరపున ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు బహుకరించారు. కార్యక్రమంలో భాగంగా లక్కీడిప్ విజేతలకు బహుమతులు, ప్రింటర్స్‌డేను పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎంఎల్ఎ చంద్రశేఖరరెడ్డి ట్రోఫీలను బహుకరించారు. తొలుత నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదాతలకు అతిథులు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం సేవలందించిన వైద్యులను అసోసియేషన్ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి.కె.డి.శ్రీనివాస్, కార్యదర్శి ప్రకాశరావు, ఉపాధ్యక్షులు జి.వి.రావు, రాఘవ, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, జానకిరామ్, కోశాధికారి రమణ, ఉప కోశాధికారి రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ముగ్గురు బాల నేరస్తుల పరార్

ప్రజాశక్తి - కాజులూరు

గొల్లపాలెం పోలీస్ స్టేషన్ నుండి ముగ్గురు బాల నేరస్తులు పరారయ్యారు. మండల గ్రామాలతో పాటు కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో వరుస దొంగతనాలతో సంబంధం ఉన్న ముగ్గురు బాల నేరస్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున స్టేషన్ నుండి పరారయ్యారు. ఈ నెల 7న ఆర్యవటం కోళ్ల తూము సెంటర్ వద్ద, గొల్లపాలెం పరిసర ప్రాంతాల్లో మూడు చోరీలు, ఈ నెల 21న మందులు షాపు లోనూ చోరీ జరిగాయి. దీనిని దష్టిలో ఉంచుకుని ఈనెల 22న దుగ్గుదుర్రుకు చెందిన ఒక బాలుని అదుపులోకి తీసుకుని అతడు ఇచ్చిన సమాచారం ద్వారా కాకినాడకు చెందిన ఇద్దరు బాలురను అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టేషన్ నుండి పరారైనట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న కాకినాడ రూరల్ సిఐ శ్రీనివాస్ స్టేషన్ కి చేరుకుని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలియ వచ్చింది. నేరస్తులను విచారించి రికవరీ చేసేందుకు ప్రయత్ని స్తుండగా వీరు పరారయ్యారు. ఎస్ఐ తులసీ రామ్ వివరణ కోరగా, రికార్డు ప్రకారం కేసు నమోదు చేయలేదని తెలిపారు.

నిందితులతో ఎస్ఐలు నూకరాజు, సుబ్బరాజు

బియ్యం లారీ అదృశ్యం కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - యానాం

యానాం శివారు అడవిపోలంలో గాయత్రి రైస్ మిల్ నుండి ఈ నెల రెండో తారీకున 28 టన్నుల ఉప్పుడుబియ్యం లోడుతో కేరళ రాష్ట్రానికి బయలు దేరిన లారీ కనిపించకపోవడంతో ఈనెల 15న రైస్ మిల్ యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నూకరాజు తెలిపారు. పిసిఆర్ సెల్ ఎస్ఐ కట్టా సుబ్బరాజు ఆధ్వర్యంలో క్రైమ్ టీం శుక్ర వారం ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి ఖాళీ లారీని స్వాధీనం చేసుకున్నామన్నారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన సెలియంపాలెంలో డ్రైవర్ బి.బాబు, లారీ ఓనర్ రాజకలై గణేషన్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచగా 15 రోజులు రిమాండ్ విధించి, సబ్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలి పారు. ఈ కేసులో ఇంకో ఇద్దరు నిందితులు వీరముత్తు, సతీష్ (గిబ్స్) ఉన్నారని వారికే బియ్యం అమ్మినట్లు నిందితులు తెలిపారన్నారు. వారిని కూడా తొందరలోనే పట్టుకుంటామన్నారు.

అరెస్ట్ చేసిన నిందితునితో పోలీసులు

చోరీ కేసులో నిందితుని అరెస్ట్

బంగారం, నగదు స్వాధీనం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణం గొల్లగూడెం బైపాస్ రోడ్, శ్రీ హనుమాన్ వీధిలోని జరిగిన ఇంటి చోరీ కేసును అమలాపురం పట్టణ పోలీస్, సెంట్రల్ క్రైమ్ పోలీసులు సంయుక్తంగా ఛేదించారని అమలాపురం డిఎస్‌పి మాధవరెడ్డి తెలిపారు .శుక్రవారం అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కేసు కు సంబంధించి వివరాలు తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇంటి దొంగతనాలు చేసే కాకినాడ రూరల్ ఇంద్రపాలెంనకు చెందిన తంగెళ్ళ సోమేష్ శ్రీకాంత్‌ను గురువారం అమలాపురం పట్టణం, శ్రీరామపురం సెంటర్ లో అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 116.470 గ్రాములు బంగారం (విలువ రూ.6,05,644), నగదు రూ.70వేలు మొత్తం రూ.6,75,644 స్వాధీనం చేసుకున్నామని మాధవరెడ్డి చెప్పారు. జిల్లా ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాలతో అమలాపురం సిసిఎస్ సిఐ గోవిందరాజులు, అమలాపురం టౌన్ సిఐ సిహెచ్.కొండలరావు, ఎస్.ఐ. జి.హరీష్‌కుమార్‌లు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. నిందితుడు శ్రీకాంత్ గతంలో కాకినాడ 2టౌన్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో 4 చోరీ కేసులు ఉన్నాయన్నారు. మళ్లీ జైల్ నుంచి బయటికి వచ్చిన తరువాత కొంతకాలం అనంతర అమలాపురం పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగతనాలు చేశాడన్నారు. ఈ కేసులో ఉన్నతాధికారులతో పాటు క్లూస్ టీం ఎస్ఐ ప్రవీణ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనులను ఎస్‌పి అభినందించారని డిఎస్‌పి తెలిపారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కాలిన మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని గడ్డివాములో కాలిన మృతదేహం లభ్యమైంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలివి.. సోమేశ్వరం శివారు చిన్న తలుపులమ్మ లోవకు సమీపంలో చేనును అనుకున్న దిమ్మపై ఉన్న గడ్డివాముతో పాటు మృతదేహం కూడా కాలిపోయింది. శుక్రవారం ఉదయం రైతు పొలం చూడడానికి వచ్చేసరికి గడ్డివాము తగలబడి దాంట్లో ఒక శవం కాలి ఉండడాన్ని గమనించాడు. ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని రామచంద్రపురం డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, మండపేట సిఐ పి.శివ గణేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్.సురేష్ పరిశీలించారు. కాకినాడ నుంచి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అక్కడ ఉన్న చెప్పులు కొన్ని వస్తువులు ఆధారంగా మతదేహం యువతదని గుర్తించారు.

ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న న్యాయవాదులు

న్యాయవాదిపై దాడికి నిరసన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా న్యాయవాది సురేంద్రపై పాసవిక దాడి నిరసిస్తూ ప్రత్తిపాడు కోర్టు ఆవరణలో న్యాయవాదులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బుగతా శివ మాట్లా డుతూ ఇటీవల దేశంలో ఎక్కడో చోట న్యాయవాదులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. సురేంద్ర పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాజాల చిట్టిబాబు, న్యాయవాదులు ఎం.గంగాధర్, ఏకేఎన్ మల్లేశ్వరరావు, కే.సూర్య ప్రకాష్, కిలపర్తి శ్రీనివాస్, పలివేల నాగేంద్ర, భత్తుల రవికుమార్, రాయి అచ్యుతరామారావు, బోడపాటి అశోక్ కుమార్, ఏసురత్నం ఉన్నారు.

మహాలక్ష్మిదేవికి సారే, చీర నెత్తి మీద పెట్టుకుని ఊరేగింపుగా వస్తున్న గ్రామస్తులు

ఘనంగా మహాలక్ష్మిదేవి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - తాళ్లరేవు:

జార్జి పేటలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మహాలక్ష్మి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం ప్రారంభమయి శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గరగల ఊరేగింపు, కోలాటం, భజన బందాలు ముందురాగా, అమ్మవారికి సారే, చీర, పసుపు, కుంకుమలు, వడపప్పు, బెల్లాలు పట్టుకుని మహిళలు గ్రామంలోని ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అర్చకుల వాడపల్లి గోపాలచార్యులు నేతత్వంలో నాలుగురోజులు పాటు జరిగిన ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

ఆదిత్యలో అడ్వాన్స్ డేటా సైన్స్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య విద్యా సంస్థల్లో కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ డేటా సైన్సుపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. వరంగల్ ఎన్ఐటికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామలింగస్వామి డేటా మానేజ్మెంట్‌పై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డోలా సంజయ్.ఎస్. మాట్లాడుతూ నేడు అన్ని పరిశ్రమలనందు డేటా సైన్స్ ప్రముఖ పాత్ర పోషిస్తోందని, కంప్యూటర్ సైన్స్‌పై అన్ని విభాగాల విద్యార్థులు అవగాహన పెంచుకోవా లన్నారు. కళాశాల డీన్ ఎ.రామకృష్ణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి అనిల్ కుమార్, సిహెచ్.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఆర్.వి.ఎస్. లలిత, అంబిక, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

సుజాత నియామకంపై హర్షం

ప్రజాశక్తి- తాళ్లరేవు

కాకినాడ జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలుగా వర్ధినీడి సుజాత నియా మకంపై తాళ్లరేవు జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, మాజీ ఎంపీటీసీ బొంతు మోహన్ హర్షం వ్యక్తం చేశారు.

పారదర్శకంగా రీ-సర్వే

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగనన్న శాశ్వత భూహక్కు- భూ రక్ష పథకంలో చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు కోరారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో శుక్రవారం అడ్మిన్ కార్యదర్శులు, ప్లానింగ్ కార్యదర్శులు, రెవెన్యూ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సిడిఎంఎ నుంచి 16ఎ ఫార్మేట్‌లో వచ్చిన ఆదేశాల ప్రకారం ఆయా అసెస్మెంట్ నెంబర్లు, ఇతర సమాచారాన్ని సర్వే నెంబర్‌కు అనుసంధానం చేయాల్సి ఉంటుందన్నారు. రీ సర్వే వల్ల ఎన్నో భూ వివాదాలకు, సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. దీన్ని దష్టిలో ఉంచుకొని అర్బన్ రీసర్వే ప్రక్రియను అత్యంత ప్రణాళిక బద్ధంగా, పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, ఏసిపి నాగశాస్త్రులు, ఎంహెచ్ఓ డాక్టర్ పద్వీ చరణ్, ఆయా సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రతి ఒక్కరూ వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్ళమూడి సూర్యనారాయణమూర్తి అన్నారు. పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలోని 8,9 వార్డులకు సంబంధించిన గోలి వారి వీధి - 2 సచివాలయంలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వినియోగదారులు మోసాలకు గురైతే వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చన్నారు. సచివాలయం సెక్రటరీ జీవివి రమణ, వినియోగదారుల సంఘం సభ్యులు కేవివి లక్ష్మి, సచివాలయ వాలంటీర్లు పాల్గొన్నారు.

కాండ్రకోటలో పొలంబడి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఉద్యానవన శాఖ సబ్ డివిజన్ పరిధిలోని పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో శుక్రవారం గవరసాన నాగేశ్వరరావు పామాయిల్ తోటలో పొలంబడి నిర్వహించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉద్యానవన శాఖ మండల అధికారి ఎన్ సుజాత పామాయిల్ తోటలను ఆశించిన తెల్ల దోమ తెగులు నివారణకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పామాయిల్ రైతులు గవరసాన రాజశేఖర్,వాడ్రేవు బాబ్జి,రైతులు,ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో వికలాంగ పాఠశాలకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - యానాం

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో యానాంకు చెందిన ఉమా ఎడ్యుకేషనల్ అండ్ సొసైటీ వికలాంగుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించి నట్లు చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ తెలిపారు. బెంగళూరుకు సంబంధించిన సేవా ఇన్ యాక్షన్ సంస్థ ద్వారా కాకినాడలో స్మార్ట్ సిటీ ఫంక్షన్ హాల్‌లో వికలాంగులకు, అంధులకు, బధిరులకు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో యానాంకు చెందిన సంగాడి ఏసు రాజు, ఎస్ సాయిలు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ మేరకు స్థానిక పాఠశాలలో యానాం సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యి శ్రీనివాసరావు తదితరులు విద్యార్థులను సన్మానించి, ప్రశంస పత్రాలతో అభినందించారు. కార్యక్రమంలో ఉషారాణి, స్వరాజ్యలక్ష్మి, భ్రమరాంబిక పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు

ఘనంగా పుష్పక వాహనోత్సవం

యానాంలో వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం రాత్రి పుష్పక వాహనంపై స్వామి గ్రామోత్సవం నిర్వహించారు. చీకట్ల వరహాలమ్మ కుమారులు, మనుమలు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుష్పక వాహనోత్సవాన్ని ప్రారంభించారు. ఉత్సవాల్లో మంగ సత్యనారాయణ, కొండమూరి భాస్కరరావు, చీకట్ల రవి, నల్లం సురేష్ బొంగరాల కేదార్నాథ్, పులవర్తి శ్రీను, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో నిందితులకు జైలు

ప్రజాశక్తి-యంత్రాంగం

వేర్వేరు ఘటనలో నేరాలు రుజువుకావడంతో నిందితులకు జైలు, జరిమానా విధించారు. శుక్రవారం ఆయా కేసుల వివరాలు పోలీసులు తెలిపారు.

కడియం దుళ్ల గ్రామంలో 2020లో వ్యక్తిగత కారణాలతో ఇంటిలో పడుకున్న కోట్ని సత్యవతి, ఆమె కుటుంబ సభ్యులైన మరో ముగ్గురి మీద పెట్రోల్ పోసి నిప్పు పెట్టి హత్య చేశారు. ఈ ఘటనలో నిందితులు మాసాడ శ్రీను, మర్లపూడి మోహన్‌లకు రాజమహేంద్రవరం ఐదవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి డి.విజయ్ గౌతమ్ జీవిత ఖైదు, రూ.40వేల జరిమానా, హత్యా ప్రయత్నం నేరానికి ఏడు సంవత్సరాల జైలు, రూ.10వేల జరిమానా, అక్రమ ప్రవేశము, ఉద్దేశ్యపూర్వక ముగా నిప్పు పెట్టినందుకుగాను 10 సంవత్సరాల కఠినకారాగార శిక్ష, రూ.10వేల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. ప్రాసిక్యూషన్ తరపు ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యుటర్ పెద్దిరెడ్డి శంభు ప్రసాద్ వాదించారు. ఎస్ఐ అమీనా బేగం, ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్ కుమార్, సౌత్ జోన్ డిఎస్‌పి యం.వెంకటేశ్వర్లు దర్యాప్తు చేశారు. కడియం పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందిని రాజమహేంద్రవరం ఎస్‌పి అభినందించినారు.

ఉప్పలగుప్తం రెండు వేర్వేరు మోటారు సైకిళ్ల దొంగతనం కేసులో ఇద్దరు నిందితులకు ఆరు నెలలు జైలు శిక్ష పడినట్లు ఎస్ఐ జి. వెంకటేశ్వరరావు తెలిపారు. విలసవిల్లికి చెందిన మాగాపు నాగన్న గత ఏడాది జులై 8న తన యునికార్న్ మోటార్ సైకిలు దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గత ఏడాది ఆగస్టు 16న చల్లపల్లి పంచాయతీ చింతలచెరువుకు చెందిన మద్దెల చంటిబాబును అరెస్టు చేసి అమలాపురం ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే సరిపల్లి కి చెందిన గెడ్డం మురళి తన గ్లామర్ మోటార్ సైకిల్ గత ఏడాది జూలై 28న దొంగతనం జరిగిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గత ఏడాది ఆగస్టు 17న కొత్తపేట మండలం మందపల్లికి చెందిన ఏసుకొన రామకృష్ణను అరెస్టు చేసి అమలాపురం ప్రిన్సిపల్ జెఎఫ్ఎంసి కోర్టులో హాజరపరిచామని అన్నారు. విచారణ అనంతరం నిందితులకు మద్దెల చంటిబాబు, ఏసుకొన రామకృష్ణ లకు ఒక్కొక్కరికీ ఆరు నెలలు చొప్పున జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ ఎస్.శ్రీనివాస్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్.రాజశేఖర్ వాదనలు వినిపించారు.

ధవళేశ్వరం వ్యక్తిని గాయపరిచిన కేసులో నిందితునికి ఏడాది జైలు, జరిమానా విధించారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. ధవళేశ్వరం గ్రామానికి చెందిన వెంపాడ దుర్గారావు అదే గ్రామానికి చెందిన దారపు బంగారయ్యను 18.6.2019న మసాలా నూరుకునే రాయితో కొట్టాడు. ఈ విషయంపై బంగారయ్య భార్య దారపు మంగ ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి ఎఎస్ఐ కె.నాగరాజు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. ప్రస్తుత సిఐ కె.మంగాదేవి ఆదేశాల పై కోర్టు కానిస్టేబుళ్ల పిసి రమేష్, పిసి సత్తిబాబులు సాక్షులను ఏడో కోర్టు ఎపిపి మహాలక్ష్మి వద్ద హాజరు పరిచారు. దీనిపై నిందితుడు అయినా వెం పాడ దుర్గారావుకు ఒక సంవత్సరం జైలు, రూ.2వేలు జరిమానా విధిస్తూ సెవెన్త్ కోర్టు జడ్జి జి.రామకృష్ణ తీర్పు ఇచ్చారు.

'రాళ్లబండి' మ్యూజియానికి రూ.10 కోట్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరంలో 'రాళ్లబండి సుబ్బారావు ఆర్కియాలజికల్ మ్యూజియవానికి మహర్దశ పట్టనుంది. నూతన భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం (పురావస్తు శాఖ) రూ.10 కోట్లు మంజూరు చేసిందని వైసిపి పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ వెల్లడించారు. శుక్రవారం ఆయన రాళ్ళబండి సుబ్బారావు పురావస్తు ప్రదర్శన శాలను సందర్శించారు. అమూల్యమైన పురావస్తు సంపదను భద్రపరిచే భవనం అతి పురాతనమైనది కావడంతో ఎంపీ భరత్ కేంద్ర పురావస్తు శాఖకు కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోరుతూ లేఖ రాశారు. దీనికి సంబంధిత శాఖ సానుకూలంగా స్పందించింది. ఇదే విషయాన్ని ఎంపీ భరత్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ధవళేశ్వరంలో గల సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజి నిర్మాణానికి వినియోగించిన యంత్రాలు తదితర నమూనాలతో ఉన్న మ్యూజియంను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన కట్టడాల నమూనాలను కూడా మ్యూజియంలో ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందన్నారు.

1 నుంచి 'బేటీ బచావో బేటి పడావో'

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

బేటి బచావో బేటి పడావో కార్యక్రమం మార్చి నెల 1వ తేదీ నుంచి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమం అమలుపై సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల 1న ట్విట్టర్ అకౌంటు ఓపెన్ చేసి అందులో కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను వివరాలను అప్లోడ్ చేయాలని తెలియజేశారు.

క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షునిగా 'కనపాల'

ప్రజాశక్తి -మామిడికుదురు

జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ వైసిపి జిల్లా అధ్యక్షునిగా కనపాల బాబూరావు నియమితులయ్యారు. మామిడికుదురు లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్, రాష్ట్ర క్రిస్టియన్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, జిల్లా మంత్రులు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియపజేశారు.

గ్యాస్ బంక్ స్టేషన్ కోసం భూమి పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక బైపాస్ రోడ్డులో గోదావరి గ్యాస్ కంపెనీ ఏర్పాటు చేయనున్న గ్యాస్ బంక్ స్టేషను కోసం సేకరించవలసిన భూమిని జెసి ధ్యానంద్ శుక్రవారం పరిశీలించారు. అంతేకాకుండా స్థానిక న్యూకాలనీలో గల నివాస ప్రాంతాల్లోని సర్వేనెంబరు నిషేధిత జాబితాలో ఉండడంతో దానిపై సంబంధిత యజమాని లోకాయుక్తకు ఇచ్చిన ఫిర్యాదుపై అక్కడ భూమిని పరిశీలించారు. ఆయనతో పాటు తహశీల్దారు రాజేశ్వరరావు, ఆర్ఎస్ఐ గౌరీదేవి తదితరులు ఉన్నారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండల పరిధిలోని పెద్దేవం గ్రామం నుంచి ఒక ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 20 బస్తాల పిడిఎస్ బియ్యంపై కేసు నమోదు చేసినట్లు తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. సివిల్ సప్లయి డిటి సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. బియ్యం అమ్మిన వ్యక్తి నాని, ఆటోలో తరలిస్తున్న హరిబాబును ఆటోతో సహా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ తెలిపారు.

లేపాక్షి ఎగ్జిబిషన్ కమ్ సేల్

హస్తకళలు మరియు చేనేత వస్త్రముల ప్రదర్శన -అమ్మకాలు

డి.సి.ఎం.ఎస్. గ్రౌండ్, లేపాక్షి షోరూమ్ ప్రక్కన, నాగమల్లితోట జంక్షన్, కాకినాడ.

తేది: 17-2-2023 నుండి 26-2-2023 వరకు

సమయం: ఉ॥ 10 గం॥ల నుండి రాత్రి 9 గం॥ల వరకు

హస్త కళా వస్తువులు
★ కొండపల్లి బొమ్మలు
★ బంజారా & క్రోచెట్ లేస్
★ మెటల్ కాస్టింగ్స్
★ కలంకారి పెయింటింగ్స్
★ జ్యూట్ బ్యాగ్స్
★ లెదర్ వేర్ & కాటన్ డర్రీస్
★ సిరామిక్ ఐటమ్స్
★ ఇంకా మరెన్నో...
★ ఏటికొప్పాక బొమ్మలు
★ ఆర్టిఫిషియల్ జ్యువెలరీ
★ బొబ్బిలి వీణలు
★ మదనపల్లి పాటరీ
★ షరాన్‌పూర్ ఉడ్ కార్వింగ్
★ ఉలెన్ కార్పెట్స్
★ హైదరాబాద్ పెరల్స్

హస్త కళా వస్తువులు, చేనేతలను కొనుగోలు చేయండి... కళాకారులకు చేయూతనివ్వండి...

Sponsored by:
भारतीय handicrafts हस्तशिल्प continuing tradition
Development Commissioner (Handicrafts)
Ministry of Textiles,
Govt. of India, New Delhi

Organized by:
Lepakshi
A.P.Handicrafts Devp.Corp. Ltd.,
(Govt. of A.P. Undertaking)
Nagamalli Thota Jn., Kakinada-5
Ph : 0884-2377789

లింకు దస్తావేజులు పోయినవి

పెయ్యల అన్నపూర్ణం, D/o. లేటు **పెయ్యల సుబ్రహ్మణ్యం,** డోర్ నెం. 45-2-26/ఎ, ఆంధ్రానగర్, 1వ వీధి, రాజమహేంద్రవరం అర్బన్ కాపురస్తురాలు అయిన నేను,

నా తల్లిగారైన **పెయ్యల చిన్నమ్మ,** W/o. లేటు పెయ్యల సుబ్రహ్మణ్యం గారు దివి. 26-6-1970 తేదీన ప్లాట్ నెం. 42, ఆంధ్రానగర్, తాడితోట, రాజమండ్రిలో 150 చ॥గ॥ ఖాళీ నివేశన స్థలంను రిజిష్టర్డు **దస్తావేజు 2454/1970** తో SRO, రాజమండ్రిలో రిజిష్టర్డు అయిన దానిని ది.వి. 27-1-2023 ఉదయం సుమారు 11 గం॥లకు ఆంధ్రానగర్ నుండి 1 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద మసీదు సెంటర్‌కు కలర్ జిరాక్స్ నేను తీయించుకోవడానికి కవరులో సదరు దస్తావేజు పెట్టుకుని వెళ్ళుచుండగా మార్గ మధ్యమంలో పడిపోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై అడ్రస్‌కు ఒక మూడు రోజులులోగా అందచేయండి.

నా సెల్ నెం.
99499 24064

దస్తావేజు పోయినది

కాయల దేవయ్య, తండ్రి. చంద్రరావు, వయస్సు : 43 సం॥రాలు, డి.నెం.4-10, పెండ్యాల గ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ అను నేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాకు చెందిన **ఒరిజినల్ రిజిస్ట్రర్డ్ అమ్మకపు దస్తావేజు నెం.4184/2019 గలది, తేది.15-02-2023 న** మేము ఇల్లు మారుచుండగా పోయినది.ఎంతవెతికిననూ దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపి చిరునామాకు అందచేయగలరు.

డాక్యుమెంట్స్ పోయినవి

మా క్లయింటు అమలాపురం మండలం, గున్నేపల్లి అగ్రహారం గ్రామానికి చెందిన **పెద్దిరెడ్డి సాయిబాబు గారి కుమారుడు పెద్దిరెడ్డి ఆదినారాయణ మూర్తి** గల సర్వే నెం.15/6C లో గల సెంట్లు జిరాయితీ భూమికి చెందిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ పడిపోయినవి. డాక్యుమెంటు నెం.551/2014 సదరు దస్తావేజు తలశిల నాగేశ్వరరావు పేరున ఉంది. అమలాపురం గడియార స్థంభం వద్ద జిరాక్సు తీయించుకొని ఆర్.టి.సి. బస్ స్టాండుకు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయింది. ఈ డాక్యుమెంటు మీద నా క్లయింటు డి.సి.బి. బ్యాంకు అనపర్తి బ్రాంచి నందు హౌస్ లోన్‌కి వెళ్ళారు. ఎవరికైనా అభ్యంతరము ఉన్న ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

ఆర్.వి.జి.సుబ్బారావు (మణిబాబు)
అడ్వకేట్ ఫర్ బ్యాంక్స్,
చిట్ ఫండ్ & ఎన్.బి.ఎఫ్.సి.ఎస్.,
డో.నెం.13-7-4, త్యాగరాజ నగర్,
రామచంద్రపురం-533255
సెల్: 99480 19388

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

M.V.O.P. 16/2020

Between:
కంది బుజ్జిబాబు ...పిటీషనర్
మరియు
A. వెంకటరాజు వగైరా ...రెస్పాండెంట్లు

To,
R_1 **A. వెంకటరాజు,** S/o. S. రామమూర్తి రాజు, వయస్సు 49 సం॥లు, డ్రైవర్ of CG05 A 7125 డో.నెం. 46-10-53, బొమ్మన అపార్ట్‌మెంట్, రాజమండ్రి, RJY JCJC.
R_2 **P. ఉమాశంఖరరావు** Owner of CG05 A 7125 C/o. K. దుర్గానంద్, డో.నెం. 16-23-65/2, రోడ్ నెం. 2, పల్లంరాజు నగర్, కాకినాడ, KJCJC.

పై నెంబరు MVOPలో 1, 2 రెస్పాండెంట్లుకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నందున, సదరు రెస్పాండెంట్లు 1, 2లకు Substitute Service ద్వారా అమలు నిమిత్తము **ది. 16-3-2023 తేదీకి** వాయిదా అయియున్నది. సదరు వాయిదా రోజున స్వయంగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

కంబాల శ్రీధర్, పిటీషనర్ తరపు అడ్వకేట్
డో.నెం. 16-34-55, 2వ వీధి, సాంబమూర్తి నగర్, కాకినాడ. సెల్: 98482 36363

ప్రకటన

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ, మధురానగర్ కాపురస్తులు **కలిదిండి లేటు వెంకటేశర్వరరావు గారి కుమారుడు కలిదిండి నాగేశ్వరరావు గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామం కాపురస్తులు కోలా కృష్ణమూర్తి గారి కుమారుడు కోలా రామలింగేశ్వరరావు గార్కి ది.18-03-1992 తేదీన దానపట్టా దస్తావేజు నెం.1433/1992 (ఎస్.ఆర్.ఓ. కాకినాడ) రీత్యా దాఖలు పడిన ఈ దిగువ షెడ్యూలు దాఖలు ఆస్థిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒప్పందము చేసికొనియున్నారు. కావున ఈ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైననూ ఎటువంటి హక్కులు గాని క్లయిములు గాని ఉన్న ఎడల ఈ ప్రకటన ప్రచురించిన 5 రోజులలోపు వ్రాతపూర్వకంగా ఈ క్రింది అడ్రసుకు తెలియజేగలరు. తరువాత వచ్చు అభ్యంతరములు నా క్లయింటును గాని ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని బైండవర్ చేయజాలవు.

షెడ్యూలు: పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన రామేశ్వరం గ్రామ పంచాయితీకి చెందిన అచ్చుతాపురత్రయం రామేశ్వరం గ్రామం తాలూకు జిరాయితీ పల్లం పాత సర్వే నెం. 402రుకు, కొత్త సర్వే నెం. 477లో య.0-82 ట్లులో తూర్పు వైపు య.0-50 ట్లు లేక 0-202 హెక్టార్లు భూమికి హద్దులు:
తూర్పు: తోట అనసూయ గారి భూమి. **పడమర:** కోలా నారాయణ మూర్తి గారి భూమి. **ఉత్తరం:** నెక్కంటి నరసింహమూర్తి గారి భూమి. **దక్షిణం:** కోలా సత్యనారాయణ గారి భూమి. సదరు హద్దుల మధ్యస్తమైన య.0-50ట్లు లేక 0-202 హెక్టార్లు భూమి.

కె.దినకర్, అడ్వకేట్,
డో.నెం.1-180, ఎస్.అచ్చుతాపురం,
కాకినాడ. సెల్: 94418 57336

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ::కొవ్వూరు

ఇ.పి.నెం.22/2018
ఓ.ఎస్.నెం.524/2008

బిట్వీన్:
సుంకవల్లి సుబ్బారావు, తండ్రి: బుల్లిరాజు, వ్యవసాయం, వయస్సు 48 సం॥లు, హిందు, సంగాయిగూడెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
...వాది /డి. హెచ్. ఆర్
మరియు
గెడా వీరవెంకట సత్యనారాయణ, తండ్రి: కృష్ణారావు, వయస్సు 50 సం॥లు, వ్యవసాయం, చిన్నాయిగూడెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
...ప్రతివాది /ప్రతివాదులు

వేలం ప్రకటన

పై నెంబరు దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం జె.డి.ఆర్. తాలూకు షెడ్యూల్డు దాఖలా స్థిరాస్థిని **ది.09-03-2023వ సం॥రం తేదీన పై కోర్టు వారి ఎదుట వేలం వేయబడును.** కావున పాడుకొనదలచిన వారు మిగిలిన వివరములకు పై కోర్టు నాజర్ గారి వద్ద గాని, డి.హెచ్.ఆర్. తరుపు అడ్వకేట్ గారి వద్ద తెలుసుకొనవలెను. (ది.22-09-2012వ తేదీన షెడ్యూల్డు దాఖలా ఆస్థికి కెనరా బ్యాంకు, యాదవోలు వారి యొక్క బాకీని వహించి పాడుకోవలెను)

షెడ్యూలు ఆస్థి

పశ్చిమ గాదావరి జిల్లా, అనంతపల్లి సబ్ రిజిస్ట్రారులో చేరిన చిన్నాయిగూడెం గ్రామం తాలూకు ఆర్.యస్.నెం. 170/2బి, య.1.24 సెంట్లు భూమి. **తూర్పు:** గెడా మధుసూధనరావు. **పడమర:** పరిమి వెంకటేశ్వరరావు (ప్రస్తుతం చెరుకూరి ఝాన్సీరాణి) **ఉత్తరం:** మేడిబోయిన రామ చంద్రరావు. **దక్షిణం:** గెడా నాగేశ్వరరావు. ఈ హద్దుల మధ్య య.01.24ట్లు భూమి.

అమీనా విలువ : రూ.24,80,000/-
డి.హెచ్.ఆర్.విలువ : రూ.5,00,000/-

వై.వి.రాఘవులు
అడ్వకేట్, కొవ్వూరు.